# బుద్ధావతారం

పిప్పళ్ళ సూర్యప్రకాశరావు

ఎదురుగా అలలు ఎత్తుగా ఎగురుతున్నవి. కృష్ణ రాధికవైపు మత్తుగా చూస్తున్నాడు. బీచ్‌లో జనం తక్కువ వున్నారు. కృష్ణ మనస్సులో కోర్కెలు రెక్కవిప్పుతున్నాయి. మృదువుగా రాధిక చేతిని నొక్కాడు కృష్ణ. మీటిన వీణ తీగెలా పులకించిపోయింది. గట్టిగా ఒక పాటందుకుంది.

ఆశగా చూసింది ఉమ. సుధాకర్ వైపు. రెండు చిప్స్ చేతికిచ్చాడు నేలకేసికొట్టి, "బుద్ధావతారం" అనుకోకుండా పైకి అనేసింది.

"పిల్చావా?" అన్నాడు సుధాకర్.

"మరే" అంది వెటకారంగా.

బుద్ధావతారం, మొద్దబ్బాయి ఉమ పెట్టుకున్న ముద్దుపేర్లు.

రాధిక పాట పాడుతోంది. కృష్ణ చిలిపిగా కవ్విస్తూ గిలిగింతలు పెడుతున్నాడు.

తింటున్న మొగుణ్ణి ఒక గిల్లు గిల్లింది.

"అబ్బా! వెధవ నల్లులు. హాలు నిండా నల్లులే"

నల్లులట నల్లులు, ఈ మనిషికి గిల్లుకీ నల్లుకీ తేడా తెలియదు తనలో తాను గొణుక్కుంది ఉమ.

ఇంతలో బ్యాటరీతో నిలబడ్డ సుధాకర్‌ని, "ఏమోయ్, నీవెక్కడ?" అని అడిగాడో లేట్‌కమర్.

"కైలాసంలో" అని కూర్చున్నాడు సుధాకర్.

"డ్యూయెట్ అయిపోగానే ఎక్కడున్నాయో మేఘాలన్నీ ఒక్కసారిగా వచ్చి హీరో హీరోయిన్లను తడిపేశాయి. తడిసిన ఒళ్ళతో ప్రేక్షకుల కళ్ళకు కనువిందు చేస్తోంది హీరోయిన్. తడిసిన బట్టలు మార్చుకోమ్మని కాటేలు పాడుపడ్డ యిల్లొకటి ప్రత్యక్షమైంది. కృష్ణ రాధిక లోపలకొచ్చారు.—

పేర్చిన కట్టెలు, కొత్త అగ్గిపెట్టె రాధిక కృష్ణను చూడొద్దని చెప్పి, ప్రేక్షకుల కెదురుగా తడిసిన బట్టలు మార్చుకొని, ఆ పాడుపడ్డ భవనంలో వున్న కొత్త టవలుని చుట్టుకొచ్చింది. కూర్చున్న కృష్ణ వెంటనే ఒక పాటందుకున్నాడు

"సెకండ్ యిన్నింగ్స్ స్కోరు విన్నావా? ఇండియా వాళ్ళు నలభై రెండు పరుగులకే అంతా అవుటైపోయారు" అన్నాడు సుధాకర్ చిప్స్ తింటూ.

అసందర్భంగా మాట్లాడాలంటే ఈయన ముందు రాజకీయ నాయకులు దిగదుడుపే! ఇంకా వాళ్ళే నయం. కనీసం ఆలయ ప్రారంభోత్సవాల్లో ఫామిలీ ప్లానింగు గురించి మాట్లాడుతారు. ఇండియా... సెకండ్ యిన్నింగ్స్... ఛీ ఛీ... ఎదురుగా వున్న దృశ్యాలు ఈయనలో చలనం కలిగించటం లేదూ? ఏం పుట్టుకో ఏమిటో! ఇటువంటి

వాణ్ణి పుట్టించేటప్పుడు బ్రహ్మదేవుడు వనికి పాట్లు పడివుంటాడు చుటూ చూసి నిట్టూర్చింది. హాల్లో జంటలెన్నో ఒక సీట్లోనే దూర్చున్నట్టుగా దూర్చుని గుసగుసగా కబుర్లు చెప్పుకుంటున్నాయి. కాని పక్క సీట్లో వున్న భర్త అంటీ అంటనట్టు కూర్చున్నాడు. తనకా అదృష్టం లేదు. ఈ అవతారం మారేదెప్పుడో?

కోపంవచ్చి మోచేత్తో మొగుణ్ణి ఒక పోటు పొడిచింది.

"అబ్బ హాల్లోకూడా కొడితే ఎలా?" అని గొణిగాడు సుధాకర్.

స్క్రీన్లో బహుమతు లొచ్చాయట. కృష్ణుడు, రాధికకు నమస్కరిస్తున్నది ఓ అమ్మాయి. చెల్లెలు కాబోలు.

"అమ్మా! అంతా నీ ఆశీర్వచనం" అంటుంది రాధిక వైపు తిరిగి.

అంటే కూతురా?

రాధిక ఎంత అదృష్ట వంతురాలు.

పెళ్ళయి ఎన్నాళ్ళయిందో? తనకూ అయింది రెండు నెలల క్రితం.

ఈ మొగుడితో కాపురంచేస్తే బహుశా రాధిక వయస్సు వచ్చేసరికి ఏ ఆశ్రమంలో వుండొచ్చు తను.

కిలకిలానవ్వుతూ సినిమాకెళ్ళిన రిక్షా వెల వెలబోతూ యింటికొచ్చింది.

ముభావంగా భోజనం వడ్డించి, "మిమ్మల్ని ఒకటడగనా?" అంది ఉమ

"అడుగు" అని కూర వడ్డించుకున్నాడు.

"మీరొకసారి డాక్టరు రమేష్ దగ్గరకు వెళ్ళొస్తారా?"

"ఎందుకు డాక్టరు?" అన్నాడు సుధాకర్.

"హార్మోన్సు యిస్తాడేమో మీకు.

"అవేంటి?"

"అవా మీరు సినిమాహాల్లో చిప్పతో [illegible] మింగలేరూ? అటువంటివి." ఒళ్ళు మండింది ఉమకు.

"అదేంటి పాపం డాక్టరుగార్ని ప్రాక్టీసు లేదా? చిల్లరకొట్టు పెట్టారా?"

"నా ఖర్మ!" అని తినకుండా మంచ మెక్కింది ఉమ

మంచమెక్కబోతున్న మొగుణ్ణి మింగేసేలా చూసి, పక్క మంచం చూపెట్టింది.

"ఇలా రండి ఎవరివా తిలకం మచ్చలు? ఎలా వచ్చినయ్?" నిలదీసింది ఉమ తెల్లారి కాఫీ తాగుతున్న మొగుణ్ణి.

"రామ రామ నాకేం పాపం తెలియదు రామ రామ" అన్నాడు కంగారుగా

"అదేంటి పాపాల మధ్యలో దేవుడెందుకు?"

"నీ మీద ఒట్టు" అని ఉమ తలమీద చేయి పెట్టాడు.

తప్పు చేసింది మీరు. చచ్చిపోయేదినేను. భగవంతుడా ఎంత త్యాగమూర్తిని యిచ్చావురా నాకు!" ఉస్సురంది ఉమ.

సుధాకర్‌కి బోలెడంత బెంగ పట్టుకుంది. తెల్లని షర్టు పాడయింది. ఉమ చూపించే వరకు తనకు తెలియదు.

"చూడు ఉమా! షర్టు ఎలా పాడైపోయిందో" అని దిగాలుగా కూర్చున్నాడు సుధాకర్.

"షర్టు పాడైందా. పోనీ పొయ్యిలో పెట్టండి" అంది కసిగా.

లేకపోతే "నీకు తెలియదా దొంగపిల్లా ఆ మచ్చలు ఎలావచ్చాయో? భయమేసి అమ్మాయిగారు రాత్రికి నా దగ్గరకు రాలేదా!" అని ముక్కట్టుకుని చిలిపిగా వెక్కిరించటమేమిటి?

"ఏమండీ రాత్రి సినిమా చూశారా? లేక మేత మేశారా?" అంది తను టిఫిను తింటూ.

"చూశాను."

"ఏం చూశారు? రాధికను కృష్ణ దగ్గరకు

తీసుకుంటె కుంకుమబొట్టు కోలేదు, చెరప బోతుంటే ప్రియా అలాగే వుండనీ అలాగే వుండనీ. చూసిన వాళ్ళు ఎద్చివస్తారు అన్నేహా,"

'అంటాడు. ఎందుకనడు? తన ఇష్టం కాదు కదా? పోతే ప్రొఫెసరు పోతాడు. యింట్లో పెళ్లాం అంటిస్తే లాగి ఒకటిచ్చు కుంటాడు'

ఉమకు పతిని లాగి లెంపకాయ కొట్టాలని పించింది కాని భారత స్త్రీ మొగుణ్ణి కొట్ట కూడదు అనుకుంది. అసలేయునకు కోపం రాదు వచ్చిందంటే పిచ్చికోపం ఇటువంటి విషయాలు అనునయంగా చెప్పుకోవాలి

"రాత్రి సినిమాలో హీరో, హీరోయిన్‌తో ఎంత అన్యోన్యంగా వున్నాడో చూసారా? అలాగే మీరు...."

"అంటాడు ఎందుకుండడు? హీరో ఎమిటి నేనూ వుంటాను హీరోయిన్‌తో" అని నాలిక్కరుచ్చుకున్నాడు.

కళ్ళెర్ర చేసింది ఉమ.

"చూడమ్మడూ, నీతో సరసాలాడుతూ కూర్చుంటే మనకి కూడెవడు పెడతాడు హీరోయిన్‌తో అలా అన్యోన్యంగా సినిమాలో వుంటే హీరోకి "ల"కారాలిస్తారట మరి మీ బాసేమిచ్చాడు?" సందు దొరికింది కదా అని మేనమామ మీద విట్టు పడేసాడు సుధాకర్.

"మాటలు జాగ్రత్తగా రానీయండి. బాడబాబు' అని వంటింట్లోకి వెళ్ళి వల వలా ఏడ్చేసింది ఉమ.

* * *

"రాధా మాధవీయం"—

రాధా మాధవ్‌లు మంచం మీదున్నారు.

"ఏమండీ యివాళే నాపుట్టినరోజు" అంది. అంతే—

మాధవ్ రాధను ముద్దులతో ముంచెత్తి, గాఢంగా గుండెలకు హత్తుకున్నాడు.

"ఈ కొండెపిల్ల పుట్టింది ఈరోజే నన్న మాట. విష్ యూ మెనీరిటర్న్స్ ఆఫ్ ది డే. ఆ రోజు నివు నవవహూవద'ని మంచంమీద లేవనెత్తి, సకల పరిచర్యలు చేసాడు.

ఆ రోజంతా నవ్వుతూ కవ్విస్తూ—కవిస్తూ నవ్వించాడు.

"బుజ్జిపాపలు వంటచేయరు"ని చెప్పి పెళ్ళాన్ని బయటకు తీసుకెళ్ళాడు.

"అప్సర" లో వారిద్దరూ కాఫీ తాగి, "ఉడ్‌లాండ్స్" లో లంచ్ తీసుకొని, "కపాలి"లో మళ్ళీ కాఫీతాగి, "మెట్రోలో" పన్‌షో కెళ్ళారు అక్కడనుండి కాబరెట్‌కి వెళ్ళి బీరుతాగి, ఒళ్ళు తెలియక పడు కున్నారు

(మోడరన్ నవల్లని హీరో, హీరోయిన్లు తప్ప తాగితే తప్పులేదు!')

రాధ అదృష్టవంతురాలనుకుంది.

ఆ రోజు తన పుట్టినరోజని మొగుణ్ణిలేపి చెప్పింది.

"వెరీగుడ్. అయితే బోలెడన్ని స్వీట్లు హాట్లు తినడానికన్నమాట" అని గబగబా మొహం కడగడం మొదలెట్టాడు సుధాకర్. తనప్పుడే అవన్నీ తయారు చేసినట్టూ, ఈయన మెక్కడానికి తయారవుతున్నట్టూ!

సాయంత్రం తొందరగా రండని చెపితే ఆఫీసరు వచ్చాడని పదింటికొచ్చారు. భోజనం వడ్డించకుండా, కమపు.ండా తిట్లు పెట్టింది తను మంచానికి అడ్డంగా అలానే పడుకుని నిద్రపోయాడు సుధాకర్.

చదువుతున్న నవలని అలానే పడేసి, మొగుణ్ణి తిట్టుకుంటూ, నిద్రలోకి జారు కుంది ఉమ

ఆ రోజు ఆదివారం—

ఉమ తెల్లచీర కట్టుకుంది. మల్లెపూలు పెట్టుకుంది. జుట్టు విరబోసుకుంది. సేనాకగ్

దగ్గరకొచ్చి "ఎలావుంది?" అంది.

ఉమవంక ఒకసారిచూసి ఎర్రగా వున్న పెదవులతో ఉష్మాను చుట్టి దానికి కొబ్బరి పచ్చడిని జోడించి సుధాకర్.

"అబ్బ ఏలే బావుంటోయ్ ని చెట్నీ. ఏదీ కొంచెం ఘాటా' అన్నాడు

అతను చూడగానే నవ్వుతూ చేయివేసి, దగ్గరకు తీసుకునే మొగుడితో, 'ఛీ పొండి' అని అందామనుకున్న ఉమకు ఒళ్ళు మండింది గిన్నెలు చెట్నీ పడగొట్టి. మోహించిన కోరదామనుకుంది కాని వెళ్ళి పాత చీరొకటి చుట్టుకొచ్చి, ఎదురుగా కుర్చీ వేసుకు కూర్చుంది "చూశారండీ! మాణిక్యాలరావు గురించి విన్నారా?' అంది పత్రిక తిప్పుతూ

ఎవరాయనివే మన ముత్తాత గురించి నాకు తెలియకపోవడం ఏమిటి?'

'ఇప్పటి మన ముత్తాతకి ఏ ప్రాంతముక్క కూడా రాయడం రాలేదండి కాని నే చెప్పేది మునిమాణిక్యంగారు దాంపత్య జీవితంలోని శృంగారఘట్టాలెన్నిటినో మధురంగా చిత్రీకరించారు. ఆయన రచనలను చదివేవాళ్ళకు దాంపత్య జీవితంలో అంత ఆనందం దాగుందా అనిపిస్తుంది."

"చూడు ఉమా! నాకు మగ రచయితల మీద నమ్మకం లేదు. వాళ్ళు రాసేదొకటి చేసేదొకటి. నా ఫ్రెండొకడు దురదృష్టవశాత్తు సాహిత్య కళామతల్లికి దానాళ్ళుగా సేవ చేస్తున్నాడు వాడు భార్యని పువ్వుల్లో పెట్టి పూజించాలని రాస్తాడు. కాని రోజూ వచ్చి పెళ్ళాన్ని తంతాడు. తాగితేగాని మూడ్ రాదట...."

"పోదురండి. మనకాక్కావల్సింది రచయిత ఏమి రాశాడని కానీ ఏమి చేస్తున్నాడని కాదు పోని ఆడవాళ్ళ నవల్సు చదివారా?" అంది గర్వంగా.

"ఆడవాళ్ళ నవల్సు నేను చదవను కారణం అని ఎప్పుడో ఒకప్పుడు సినిమాలుగా తప్పక వస్తాయని నా నమ్మకం. సస్పెన్సు పోతుందని చదవడం మానేసి సినిమాలుగా చూడటం అలవాటు చేసుకున్నా. రచయిత్రులు వాస్తవాన్ని మర్చిపోయి. ఎప్పుడూ ఊహా ప్రపంచంలో విహరిస్తారు కాబట్టి. వాళ్ళు రాసినవన్నీ సినిమా వాళ్ళకు, నీలాంటి ఆడవాళ్ళకు నచ్చుతాయి. స్త్రీ పక్షపాతంగా అని ఒకే మూసలో పోసినట్టుగా వుంటాయి

"అయ్యో! యేది అనండి మీ మగవాళ్ళకు ఉడుకుమోత్తనం ఎక్కువ మీరు చేస్తున్న అన్యాయాల్ని కళ్ళకు కట్టినట్లుగా, ఉన్నదున్నట్లుగా, చిత్రీకరిస్తున్నారు కాబట్టి అవి మీకు నచ్చడంలేదు అయినా మీలాంటి వాళ్ళ సంస్కారానికి ఒకటో. అలా పుస్తకాలు చదివి, సాహిత్యం గురించి ముచ్చటించటం ఏనాడూ లేదు యింతా ఎందుకు చెప్తున్నానంటే అటువంటివి చదివైనా మీరు మారతారని" అని ఉడుక్కుంది ఉమ.

"అయినా నేనేం మారాలో నేనెలా వుండాలో డైరక్టుగా చెప్పొచ్చుగా' అని అడిగాడు సుధాకర్ యింకా ఉమను ఉడికించాలని

"అనుభూతుల్ని అందించేవాడే మగవాడు అనుభవించేది ఆడది భార్యతో ఎలా మసులుకోవాలో భార్యనే అడగడం మీకు సిగ్గుగాలేదూ? స్వతహాగా పుట్టుకు రావాలి తప్పితే పుటంవేస్తే వస్తుందా?' కనుకొనల దాకా నీళ్ళు వచ్చి, కింద పడడానికి తటపటాయిస్తున్నాయి ఉమకు.

"ఆ చీరకట్టుకో బావుంటావు ఈ బొట్టు పెట్టుకో అందంగా వుంటావు అని ఎప్పుడైనా అన్నారా? పూలు పట్టుకొచ్చి పెట్టుకోమంటారే తప్ప పట్టుమని ఎప్పుడైనా జడలో పెట్టారా? ఆఫీసు నుంచి వచ్చి కాఫీ కాఫీ అని కలవరిస్తారే తప్ప నా కోసం

అన్నీ తెలిసిన ఎదురు మాట్లాడే ఆడదాని సంగతి మీ కక్కర్లేదు. వంటింట్లో నే నొంటరిగా వంట చేస్తున్నప్పుడు "వంటయిందా? వంట యిందా" అని పదిసార్లు బయటనుంచి కేక లేస్తారు తప్పితే వెనకటిపాటుగా వచ్చి వాటేసుకోరు. బాత్‌రూమ్‌లోంచి "టవలు టవల్" ని నే నరిస్తే వెంటనే యిచ్చేస్తారు తప్పితే కాస్సేపైనా ఏడిపించి యివ్వరు. ఇంకా ఇంకా ఛీ ఛీ ... అసలు ఆ కవాన్ని ఏ విధంగా రంజింపచేయాలో మగజన్మెత్తిన ప్రతివాడికీ తెలియాలి" అని గ్లాసుడు మంచి నీళ్ళు గటగటా తాగేసింది.

"ఉన్నాయ్ ని ఆర్గ్యుమెంటులో పాయింట్ లేదు. సినిమాలు చూసి చూసి, నవలు తెగచదివి ఏమిటేమిటో మాట్లాడుతున్నావు. వివాహజీవితంలో ఆ విధంగా వుండటం కష్టం. అయినా ప్రస్తుతం మగవాళ్ళు, ఆడవాళ్ళు సమానం అనేచే మీరూ అంటున్నారు. అందులోకి యిద్దరుల దగ్గర్నుంచి నీవు ఏమి ఆశిస్తున్నావో ఆ విధంగా నీవు నడుచుకోమ్మని మహాత్ములన్నారు. అందువలన నీవే ఆ విధంగా నాతో వుండవచ్చుగా!" అని నిర్లిప్తంగా సిగరెట్టు వెలిగించి, ఏమంటావు అన్నట్లు ఉమ వంక చూసాడు సుధాకర్. ఉమకు వంటిట్లో మరుగుతున్న దాకెడు పప్పుచారు పట్టుకొచ్చి పతిదేవునికి పట్టాభిషేకం చేద్దామనుకుంది. కాని బాత్‌రూమ్‌లోకి వెళ్ళి, వల వలా ఏడ్చి, చన్నీళ్ళతో స్నానంచేసి, అలిగి పడుకుంది ఉమ.

• * •

అసలు ఈ మొద్దావతారం నాకొద్దు బాబోయ్ అంటే విన్నాడా నాన్న. బుద్ధిమంతుడమ్మా నోట్లో వేలు పెడితే కొరక లేడమ్మా అన్నాడు నాన్న. ఈయన నన్నే కొరుక్కు తింటున్నాడు. మనిషిలో స్పర్శాజ్ఞానం తక్కువ స్పందన శూన్యం. నోరు విప్పి అన్నీ చెప్పినా ఎంత తేలిగ్గా తీసేస్తారు. కొంతకాలం ఈ మనిషికి దూరంగా వుంటే అప్పుడైనా మారతారేమో!

దూరంగా వుంటేనే మనిషి విలువ తెలుస్తుంది. భార్యాభర్తల మధ్య కొంచెం ఎడబాటు వుండటం అవసరమని ఎవరో చదివినట్టు గుర్తు. లేకపోతే సంసారం చప్పగా సాగుతుంది. ఒడుదుడుకుల్లేని సంసారాల్లో అసలు రుచి యిదేనని కొందరంటారు.

"దావని

మీకు అసలు అవసరమైనప్పుడే కాకుండా ఎప్పుడూ నాతో సరదాగా, నవ్వుతూ తుళ్ళుతూ వుంటారని ఆశించాను. నా ఆశ నిరాశే అయింది.

నేను కొంతకాలం సుఖంగా మనశ్శాంతిగా బ్రతకాలని మీకు దూరంగా వెళ్ళిపోతున్నా. బహుశః మీరు మారితేగాని అసలు మీ దగ్గరకు రాను.

అసలు మీరు నన్ను కట్టుకోనకుండా వంటపుట్టిని పెట్టుకుంటే సరిపోయేది.

ఇట్లు
పుట్టింటికి వెళ్ళిన
"ఉమ"

ఉత్తరం పూర్తిచేసి. "రంగయ్యా!" అని పిల్చి "బాబుగారు క్యాంపునుంచి వచ్చేక యిదివ్వు" అంది. బట్టలు సూట్కేసులో సర్దడం ప్రారంభించింది.

"ఎక్కడకు వెళ్తారని చెప్పనమ్మా?" ఆవిడగారి మొహం చూసి, అడక్కూడదని అనుకుంటూనే అడిగాడు రంగయ్య.

ఏట్లోకి అని అందామనుకుంది. కాని వెళ్ళేది పుట్టింటికి కాబట్టి ఊరుకుని, "నే చెప్పినట్టుచేయి. ఎక్కడకు వెళ్ళేది నీ కనవసరం" అని గుర్రుమంది.

రిక్షావాడికి డబ్బులిచ్చి, పుట్టింటి మెట్లెక్కి

# మార్పు రావాలి

భావ కవులారా!
భావి మహా కవులారా!
మీరు రచించిన దేదీ
మాకు రుచించడం లేదు.
మీ భావనలో
జీవమే లేదు.
ప్రకృతి శోభలు తప్ప
ప్రక్కనున్న [illegible]లు
మీ కథావస్తువులుగా పనికిరావా?
చెలికి రూపం తప్ప
ఆకలి రూపం ఏ దృష్టిలో
కవితా సృష్టికి పనికిరాదా?
వెన్నెల వేడిలో
కన్నెల వాడిని తప్ప
కన్నీళ్ళ సవ్వడిని వినలేరా?
అధరాలు
మధురాలు తప్ప
వ్యధ జెందు వదనాలు
మిమ్మల్ని కదలించలేవా?
మగువ బిగువులు
మగత నగవులు తప్ప
జగతి ప్రగతిని గూర్చి
మీ కేమి స్ఫురించదా?
స్తవాదులుగావ
అనాథలు మీ రచనలకు
పునాదులు కారాదా?
ఎన్నాళ్ళు వ్రాసినా,
భామలను గురించి
ప్రేమలను వర్ణించి వ్రాయడం తప్ప
సంఘంలోని కుళ్ళును మీ
కవితా కొరడా చెళ్ళుమనిపించేలా
ఎందుకు రచన గావించలేరు?
మీ రీతిని మార్చుకొని
ఒక నీతిని చేర్చుకొని
అవినీతిని కాల్చివేసే తీరుగా
భావనాసృష్టి చేయలేని
మీ కలానికి విలువ లేదు
దాని బలం నిలువబోదు

— సుభాసు

పోతుంటే. —

"ఈ మధ్యన మా ప్రోడక్ట్సుకి డిమాండ్ పెరిగింది మావయ్యా ఎప్పటినుండో రెండో బ్రాంచి తెరవాలని అనుకుంటున్నాం. పెండింగ్ ఆర్డర్సు చాలా వుండి పోయాయి. భీమవరంలో మరో బ్రాంచి తెరవమని హెడ్డాఫీసు నుంచి అర్జంట్ ఆర్డరొచ్చింది. కొత్త ఆఫీసు తెరవాలంటే బోలెడన్ని బాధలు. అందుకే మాకొలీగ్స్ ఎవరికి వాళ్ళే తప్పుకున్నారు. కాని నాకు తప్పలేదు.

"ఏమోయ్ సుధాకర్ మీ అత్తవారి ఊరు భీమవరం కదటయ్యా, ఆఫీసుకి బిల్డింగ్ చూడటం, స్టాఫ్‌ని అప్పాయింట్ చేయడం నీకు చాలా యీజీ, కాదనకు. అడ్వాన్సు తీసుకుని ఇక్కడ నుండే బయలుదేరు" అన్నాడు రీజినల్ మేనేజరు. ఉమకు కూడా తెలియదు నే నిక్కడకు వచ్చినట్టు. బహుశా పదారు సంవత్సరాల వరకు నన్నిక్కడ నుంచి కదపరు— అన్నాడు ఫెర్టిలైజర్ సేల్సు ఆఫీసరు సుధాకర్.

పతిదేవుని మాటలు విని, హతాశురాలై శిలాప్రతిమలా నిలబడిపోయింది ఉమ!

★